ఆంధ్రజ్యోతి
కడప

# ప్రతిభ ఉంటే ఎక్కడైనా రాణించవచ్చు

**వేంపల్లె:** చదువుకునేందుకు పేదరికం అడ్డుకా నేకాదని ప్రతిభ ఉంటే ఎక్కడైనా రాణించవచ్చునని ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీ ఫైనాన్షియల్ అధికారి ప్రొఫెసర్ కేఎల్ఎన్‌రెడ్డి పేర్కొన్నారు. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ దుర్భర పేదరికంలో ఉన్నప్పటికి చదువుద్వారానే విద్యాశాఖ మంత్రిగా ఎదిగి సమాజ సేవ చేశారని ఆయన గుర్తుచేశారు. ఆజాద్‌ను స్ఫూర్తిగా ప్రతి విద్యార్థి తీసుకుని జీవితంలో ఉన్నత ఆశయాలను సాధించాలని సూచించారు. ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో మంగళవారం మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదినం పురస్కరించుకుని విద్యాదినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కేఎల్ఎన్‌రెడ్డి మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాల్లాంటి వారుంటారని, పేదలలో కూడా ఎంతో ప్రతిభ ఉన్న వారు ఉన్నారని తెలియజేశారు. ప్రతి ఒక్కరు లక్ష్యసాధన కోసం చిత్తశుద్ధితో కృషిచేస్తే సాధించలేనిది ఏదీ లేదని విద్యార్థులకు తెలియజేశారు. సాంస్కృతిక విభాగం కోఆర్డినేటర్ అనిల్‌కుమార్ ప్రాచీన విద్యావిధాన ఔన్నత్యం గురించి ట్రిపుల్‌ఐటీ విద్యార్థులకు తెలియజేశారు. భారతదేశంలో విద్య విధానం అన్న అంశంపై నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థినీ, విద్యార్థులు ప్రియాంక, పార్థసారధి, భానుప్రసాద్, మల్లికార్జున నాయక్‌లకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ ప్రొఫెసర్ లక్ష్మీనరసప్ప, అకడమిక్ కో ఆర్డినేటర్లు వెంకటరమణ, భాస్కరయ్య పాల్గొన్నారు.





నివాళులు అర్పిస్తున్న కేఎల్ఎన్‌రెడ్డి తదితరులు - బహుమతులు ప్రధానం చేస్తున్న దృశ్యం